RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 382 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 1 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## ఆ 400 ఎకరాల భూమి
# ప్రభుత్వానిదే

- ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు.
- ఆ భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది.
- ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా ప్రభుత్వం దక్కించుకుంది.
- వేలం... అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవు..
- అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు (లేక్) లేదు....

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్యం తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని - మిగతా3లో

## వారిని
# ఇబ్బంది పెట్టొద్దు

- సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం
- హెచ్‌సీఏపై వస్తోన్న ఆరోపణల మీద విచారణ జరపాలని సీఎం ఆదేశాలు



హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వివాదం జరుగుతోంది. అయితే ఈ విషయంలో హెచ్‌సీఏపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై వివరాలు సేకరించారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ముఖ్యమంత్రితో చర్చించింది. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వైరం నెలకొన్న విషయం తెలిసిందే. ఫ్రీ పాసుల కోసం



## ప్రాణత్యాగానికైనా
# సిద్ధమే

- ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ
- అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అలాంటి వారి ఉచ్చులో పడవద్దు
- బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుంది
- రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరు
- అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధం

# బీజేపీ టార్గెట్ ఫిక్స్



- స్థానిక ఎన్నికలపై ఫోకస్..
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరు
- రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు
- ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారు
- బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలి
- అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోంది

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఓటేసిన ప్రజలకు - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో
# మళ్లీ ఎన్‌కౌంటర్

- వరంగల్ అగ్ర నేత రేణుక మృతి
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది.
- దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు
- ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్

# ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- ‘ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం
- తొలి విడతగా రూ. 45 కోట్ల విలువైన 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిస్తున్నాం
- ఇతర దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి.
- మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం



కాకినాడ/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులకు సంబంధించి ఫిలిప్పీన్స్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సోమవారం కాకినాడ పోర్ట్ నుంచి ఉత్తమ్ మాట్లాడారు. తొలి విడతలో ఫిలిప్పీన్స్ కు సరఫరా చేసే బియ్యం షిప్ కు జెండా ఊపి ప్రారంభించారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ‘ఫిలిప్పీన్స్ కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.తొలి విడతగా - మిగతా3లో

# 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?



- ‘హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది.
- దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు.
- వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు
- గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది.
- ఎబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు
- బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది
- విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే అరాచకత్వం ఎక్కువైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. హెచ్‌సీయూలో విద్యార్థులను కొట్టడం ఎంత వరకు కరెక్ట్?. అమ్మాయిలను మెడలు పట్టుకుని లాక్కెళ్లడం దారుణం. వర్సిటీలో 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల అరెస్ట్, అక్కడ ఉద్రిక్తతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ - మిగతా3లో

# 2029లోనూ మోదీనే ప్రధాని

- “మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు
- మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం.
- మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదు
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



# ఇక ఏడాదికి రెండు సార్లు పరీక్షలు



**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్-సీబీఎస్ఈ విద్యార్థులకు షాకిచ్చేలా నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి 10 నుంచి ఇంటర్ వరకు కొత్త సిలబస్‌ను విడుదల చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు మారిన పాఠాలను బోర్డు అకాడమిక్ వెబ్ సైట్‌లో చూడవచ్చు. అయితే 10వ తరగతి విద్యార్థులకు ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సీబీఎస్ఈ కొత్త సిలబస్‌ను ముద్రించినట్టు తెలిపింది. ఇకపై పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి ఒకసారి, ఏప్రిల్‌లో మరోసారి విద్యార్థులు పరీక్షలు రాసే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. 2026 ఫిబ్రవరి 17న బోర్డు ఎగ్జామ్స్ రాయాల్సి ఉంటుందని తెలిపింది. పదో తరగతి పరీక్షలో 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 మార్కులు అంతర్గత మదింపుకు ఆధారంగా కేటాయిస్తారు. ప్రతి పరీక్షలో కనీసం 33 మార్కులు విద్యార్థులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఒకప్పుడు మార్కులు ఇచ్చేవారు. దానికి అనుగుణంగా 9 పాయింట్ల గ్రేడ్ విధానాన్ని అమలు చేయనుంది. ఇంటర్‌లో 9 పాయింట్ల గ్రేడ్ విధానం అమలుకానుంది. ఇంటర్ విద్యార్థులకు మాత్రం ఏడాదికి ఒక్కసారి పరీక్షలు రాయనున్నారు. సీబీఎస్ఈ ఇంటర్ సెకండ్ ఇయర్ బోర్డు పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది. దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు హాజరవుతారని బోర్డు ఓ అంచనా వేసింది. 9 నుంచి ఇంటర్ వరకు అకాడమిక్ కంటెంట్, పరీక్షల సిలబస్, అభ్యసన ఫలితాలు, సిఫార్సు చేసిన బోధనా పద్ధతులు, పాఠ్య ప్రణాళిక సమగ్ర మార్గదర్శకాలను అందిస్తుందని డైరెక్టర్ వెల్లడించారు. భాషా సబ్జెక్టులపై స్పష్టత ఇచ్చింది సీబీఎస్ఈ. టెన్త్‌లో ఇంగ్లీష్ లేదా హిందీ భాషలను ఎంచుకోవాలని స్పష్టం చేసింది. తొమ్మిది లేదా 10వ తరగతిలో ఈ రెండు భాషల్లో ఒక దాన్ని విద్యార్థులు ఎంచుకోవాలి. ఈ మార్పులు విద్యార్థులు తమ ఆలోచనా సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఆవిష్కరణాత్మకంగా, సృజనాత్మకంగా, సాంకేతికంగా కూడా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నది బోర్డు మాట. ఇంటర్ ఫస్టియర్ పరీక్ష తర్వాత బోర్డు ఉత్తీర్ణత పత్రాలను జారీ చేయదు. విద్యార్థులు రెండో పరీక్షకు హాజరు కాకపోతే 11వ తరగతి ప్రవేశానికి డిజిలాకర్ ద్వారా అందించిన పని తీరు వివరాలు ఉపయోగించుకోవాలి. రెండో పరీక్ష ఫలితం వచ్చిన తర్వాతే ఉత్తీర్ణత సర్టిఫికెట్లు జారీ చేస్తారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో విజయం సాధించిన వారిని 12వ తరగతిలో చేర్చుకోవచ్చు. కాకపోతే సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాల ఆధారంగా వారి ప్రవేశాలను ఖరారు చేస్తామన్నారు. బోర్డు పరీక్షల కోసం పాఠశాలలు అభ్యర్థుల జాబితాలను సమర్పించినప్పుడు పరీక్ష ఫీజును అప్పుడు డిసైడ్ చేస్తామన్నారు. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్- 2023లోని సిఫార్సుల ప్రకారం విభిన్న అభ్యసన అవసరాలను తీర్చడానికి సరళమైన బోధనా పద్ధతులను అమలు చేయాలని పాఠశాలలకు సీబీఎస్ఈ సూచించింది. అభ్యసనను మరింత ఆకర్షణీయంగా- అర్థవంతంగా చేయడానికి పాఠశాలలు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, విచారణ-ఆధారిత విధానాలు, సాంకేతిక ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రస్తావించింది.

# ఏప్రిల్ 1 నుంచి మద్యం షాపులు బంద్





**భోపాల్ :** నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మైహార్ పట్టణంలో మాంసం, మద్యం విక్రయాలు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను అతిక్రమిస్తే.. షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించింది. వసంత నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో అమ్మ వారి శక్తి పీఠాల్లో ఒకటి.. మైహార్. ఈ నవరాత్రులను ఈ పట్టణంలో తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తారు. పట్టణ వాసులు సైతం భక్తి శ్రద్దలతో అమ్మవారిని పూజిస్తారు. ఈ నేపథ్యంలో ఈ శక్తిపీఠాన్ని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మైహార్ పట్టణానికి తరలి వస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రాష్ట్రంలోని భోపాల్, ఇండోర్‌లలో సైతం మాంసం షాపులను మూసి వేయనున్నారు. ఇక ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మైహార్‌తో సహా 17 పట్టణాల్లో మద్యం దుకాణాలను శాశ్వతంగా మూసి వేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా అమ్మవారి నవరాత్రులు నాలుగు సార్లు జరుపుకుంటారు. కానీ చాలా మందికి ఆశ్వయుజ మాసంలో వచ్చే శరన్నవరాత్రులు మాత్రమే తెలుసు. అంటే దసరా పండగ వేళ జరిగే నవరాత్రి వేడుకలు మాత్రమే తెలుసు. అయితే శరన్నవరాత్రులకు ఎంత ప్రాధాన్యత ఉందో.. చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరుపుకొనే వసంత నవరాత్రలకు అంతే ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో ఉగాది నాటి నుంచి వసంత నవరాత్రులు ప్రారంభమైనాయి. దీంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## ఎవరీ నిధి తివారీ? ఏకంగా ప్రధాని మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా

# యువ ఐఎఫ్ఎస్ అధికారిణి!





ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర క్యాబినేట్ నియమకాల కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. 2014 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ అధికారిణి జనవరి 6, 2023 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అంతకుముందు 2022లో పీఎంవోలో అండర్ సెక్రటరీగా చేరారు. గతంలో ఆమె విదేశాంగ మంత్రిత్వ శాఖలో అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో పనిచేశారు. ఈ నేపథ్యంలోనే ఆమె మోదీ ప్రైవేట్ కార్యదర్శిగా నియామకం జరిగింది. ఇక తివారీ పీఎంవోలో మూడు సంవత్సరాలకు పైగా పనిచేశారు. 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి ముందు, ఆమె వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్ (వాణిజ్య పన్ను విభాగంలో)గా పనిచేశారు. ఆ తర్వాత ఆమె ఉద్యోగంతో పాటు 2014 సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమై.. 96వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం నిధి ఈ పీఎంవోలో ప్రధానమంత్రి కార్యాలయం-పీఎంలో డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇదిలా ఉండగా, పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలోనూ పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో ఉద్యోగం చేశారు. భారత్‌కు అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరచడంలో నిధి తివారీకి ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే స్థాయికి చేరుకున్నారనేది అధికారిక వర్గాల సమాచారం. కాగా, ప్రధానమంత్రికి ఇప్పటివరకు ఇద్దరు ప్రైవేట్ కార్యదర్శులు ఉండగా..ఒకరు వివేక్ కుమార్ మరొకరు హార్దిక్ సతీశ్చంద్ర షా..ఇప్పుడు మూడో ప్రైవేట్ సెక్రటరీగా నిధి అగర్వాల్ నియామకం అయ్యారు.

## ప్రాణత్యాగానికైనా సిద్ధమే

**కోల్‌కతా:** బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారంనాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు.

**బీజేపీపై మండిపాటు**

బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు. "మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు కలిపాయి. మేము ఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడా సిద్ధం. మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం" అని మమత పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌పూర్ :** మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్ మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక మరణించారు. దంతెవాడ- బీజాపూర్ బోర్డర్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో జవాన్లు దండకారణ్యంలో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ- బీజాపూర్ బోర్డర్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య సోమవారం భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మరణించినట్లు దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారికంగా ప్రకటించారు. రేణుక తెలంగాణలోని వరంగల్ జిల్లా జనగామ నివాసి. ఆమె తలపై రూ.25లక్షల రివార్డ్ ఉన్నట్లు చెప్పారు. కాల్పుల అనంతరం, ఆటోమెటిక్ ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్‌తో పాటు మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.
కాగా, ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు 135మంది మావోయిస్టులు మృతి చెందగా.. గతేడాది 219మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.
ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.
ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.
బీజాపూర్-దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆండ్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.
మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది.

## 2029లోనూ మోదీనే ప్రధాని



**ముంబై:** దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇంకా చాలా ఏళ్లు నాయకత్వం వహిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదని, 2029లోనూ మోదీని ప్రధానమంత్రిగా మనం చూస్తామని చెప్పారు. మోదీ సెప్టెంబర్‌లో రిటైర్‌మెంట్ కావాలనే ఆలోచనతో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి మోహన్ భగవత్‌ను కలిసారని శివసేన (యూబీటీ)నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలను ఫడ్నవిస్ కొట్టివేశారు. మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు వస్తారంటూ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై ఫడ్నవిస్ స్పందిస్తూ... "మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు. మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం. అది మొఘలుల సంస్కృతి. దానిపై (మోదీ వారసత్వంపై) చర్చించేందుకు ఇంకా సమయం రాలేదు" అని అన్నారు.

**భయ్యాజీ జోషి ఏం చెప్పారంటే?**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను మోదీ కలుసుకోవడం, మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు ప్రధాని కానున్నారనే ఊహాగానాలపై ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేష్ భయ్యాజీ జోషి స్పందించారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, అలాంటి సంభాషణలు జరిగినట్టు కూడా తనకు తెలియదని చెప్పారు. కోవిడ్ సమయంలో మోదీ అందించిన సేవలు, సంఘ్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ జయంతికి స్వయంసేవక్‌గా ఆయన హాజరుకావడం చాలా చక్కగా ఉందని ప్రశంసించారు.

## 'అప్పుడు నీకు మామూలు "వెల్‌కమ్" ఉండదు'



ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి శివసేన ఆగ్రహానికి గురైన స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు మద్రాసు హైకోర్టు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పుపై కునాల్ కమ్రా షోలు చేసే స్టూడియో కూల్చివేసిన ఘటనలో అరెస్టై బెయిల్ పై విడుదలైన శివసేన పార్టీ యువసేన జనరల్ సెక్రటరీ నేత రాహుల్ కనాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కునాల్ కమ్రా బెయిల్ పై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామంటూనే.. కునాల్ కమ్రా మహారాష్ట్రకు వచ్చినప్పుడు గ్రాండ్ వెల్ కమ్ చెప్పేందుకు శివసేన సిద్ధంగా ఉందంటూ ప్రతీకార చర్య వ్యాఖ్యలు చేశారు. జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐతో మాట్లాడిన రాహుల్ కనాల్.. 'కునాల్ కమ్రాకు కోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ తీర్పుతో కునాల్ కు ఊరట లభించింది. ఇది కేవల ఏప్రిల్ 7 వరకు మాత్రమే. ఆ తర్వాత కునాల్ చట్టపరమైన సమస్యలు తప్పవు. ఈ క్రమంలో ముంబైకి రాక తప్పదు. అప్పుడు నేను కునాల్ గ్రాండ్ వెల్ కమ్ ఏర్పాటు చేస్తా.. అది కూడా శివ సేన స్టైల్ లోనే ఉంటుంది. ప్రస్తుతం తమిళనాడులో ఉన్న కునాల్ కు అక్కడ ఎవరు రక్షణ కల్పిస్తున్నారన్నది అనవసరం. షిండే పై చేసిన వ్యాఖ్యలకు గాను ముంబైకు కునాల్ తప్పకుండా రావాల్సి ఉంటుంది. అప్పుడు అతని మామూలు ' వెల్ కమ్' ఉండదు' అంటూ కామెంట్స్ చేశారు. అంతకుముందు తాను విచారణకు హాజరుకావడానికి కొంత సమయం కావాలని ముంబై పోలీసుల్ని కునాల్ కమ్రా కోరగా దాన్ని వారు నిరాకరించారు. అయితే తనకు ప్రాణ హాని ఉందంటూ మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు కునాల్ కమ్రా. ఈ కేసులో కునాల్ కమ్రాకు గత శుక్రవారం మధ్యంతర ముందస్తు బెయిల్ ఇచ్చింది హైకోర్టు. ముంబైలోని హాబిటాట్ స్టూడియో(ల జరిగిన ఈవెంట్‌లో కునాల్ కమ్రా ఓ షో చేస్తూ ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా వర్ణించడంతో షిండే శివసేన యువ విభాగం భగ్గుమంది. కునాల్‌కు ఫోన్లు చేసి బెదిరింపులకు దిగింది. అదే టైంలో.. హాబిటాట్ స్టూడియోపై దాడికి దిగి విధ్వంసానికి పాల్పడింది. ఈ కేసులో రాహుల్ కనాల్ తో పాటు 11 మందిని అరెస్టు చేయగా, వారికి బెయిల్ కూడా లభించింది.

# బీజేపీ టార్గెట్ ఫిక్స్



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేద్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే...

**-మొదటిపేజీ తరువాయి**

కేటాయించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుంది. ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలింది..

ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు (లేక్) లేదు.

కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను (%=శీఎిం టశీతీఎ్‌అశీఅ%) దెబ్బతీయదు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.

ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల (రియల్ ఎస్టేట్) ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు...

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25 లోని 400 ఎకరాల భూమికి సంబంధించి కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన తప్పుదోవ పట్టించే కథనాలు తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీ ఐఐసీ) దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన వాస్తవాలు ప్రజల ముందుంచుతున్నాం...

ఆ భూమికి సంబంధించిన చట్టపరమైన అంశాలు...

1. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వేనంబర్ 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు మెమో నంబర్ 39612/ాాంంఅ/ఎ (2) 2003 ప్రకారం కేటాయించింది. 2. ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006, నవంబరు 21న నాటి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం: 111080/ ా 1/2003 ప్రకారం ఆ కేటాయింపును రద్దు చేసి ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు దానిని కేటాయించింది. 3. ఈ భూమి కేటాయింపులపై ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ గౌరవ హైకోర్టులో 2006లో రిట్ పిటిషన్ నంబర్ 24781/2006 దాఖలు చేసింది. ఈ న్యాయపోరాటం సుదీర్ఘ కాలం కొనసాగింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో (రిట్ పిటిషన్ నంబర్ 24781/2006) గౌరవ హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా 2024, మార్చి 7వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది.

4. గౌరవ హైకోర్టు తీర్పును ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ గౌరవ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (సీ) నంబర్ 9265/2024 ద్వారా సవాల్ చేసింది. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడింది. 2024, మే 3వ తేదీన గౌరవ సుప్రీంకోర్టు ఐఎంజీ అకడమీస్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది.




5. టీజీఐఐసీ విజ్ఞప్తి మేరకు.. శేరిలింగంపల్లి మండలం డిప్యూటీ కలెక్టర్ మరియు తహశీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచెగచ్చిబౌలి సర్వే నెంబర్ 25లోని 400 ఎకరాలు కంచ అస్తబల్ పోరంబోకు సర్కారీ (అంటే... ప్రభుత్వ భూమి అని) అని నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా తర్వాత అభివృద్ధి పనులకుగానూ ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు సూచించారు.

6. 2022, సెప్టెంబరు 14న జారీ చేసిన జీవో ఎం.ఎస్.నంబర్ 571, రెవెన్యూ (అస్సైన్-1) డిపార్ట్ మెంట్ ప్రకారం భూ కేటాయింపులకు సంబంధించిన కొత్త విధానం ఆధారంగా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచి హక్కులు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఐ అండ్ సీ విభాగం 2024, జూన్ 19న సూచించింది.

7. ఐటీ మరియు ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు తమకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024, జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి హక్కులను టీజీ ఐఐసీకి బదలాయిస్తూ 2024, జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024, జులై 1వ తేదీన టీజీ ఐఐసీకి అప్పగించారు.

8. ఈ విధంగా ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనంలో ఉంది. కొన్ని మీడియాల్లో తప్పుడుగా వస్తున్నట్లు అటవీ భూమిగా లేదని రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టమవుతోంది.

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అధికారులతో సమన్వయంతోనే హద్దుల గుర్తింపు...

1. తమకు కేటాయించిన 400 ఎకరాల భూమికి సంబంధించిన ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024, జులై 04వ తేదీన లేఖ రాశారు. టీజీఐఐసీ అధికారులు తమ బృందంతో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌ను 2024, జులై 7వ తేదీన వ్యక్తిగతంగా కలిసి తమ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఆయనకు వివరించారు. సర్వే నిర్వహణ విషయంపై టీజీఐఐసీ జోనల్ మేనేజర్ 2024, జులై 18న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ మెయిల్ %తీవస్త్రఱర్‌త్శుతీఏఐశీష్ట్రఎ.ఎఎ.ఖఎ.అఅ% కు మెయిల్ చేశారు.

2. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024, జులై 19న యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే జరిగింది. అదే రోజు హద్దులు నిర్ధారించారు.

3. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. కొన్ని మీడియాల్లో వీటి విషయంలో తప్పుడు వార్తలు వస్తున్నాయి.

రాళ్ల అమరిక, చెరువుల (లేక్స్) పరిరక్షణ...

1. అక్కడ చేసిన సర్వేను పరిశీలించిన టీజీఐఐసీ తాము చేసే లేఅవుట్‌లో మష్‌రూమ్ రాక్స్‌తో పాటు ఇతర రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను హరిత స్థలాలుగా (గ్రీన్ స్పేస్) పరిరక్షించాలని ప్రణాళిక సిద్ధం చేసింది. తర్వాత మాస్టర్‌ప్లాన్‌లో ఆ ప్రాంతంలో సుస్థిరాభివృద్ధికి సమగ్ర పర్యావరణ యాజమాన్య ప్రణాళిక (ఈఎంపీ) తయారు చేయాలని నిశ్చయించింది. 2. పైన పేర్కొన్న అంశాలను గమనిస్తే టీజీఐఐసీ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూములు ఆక్రమించలేదని, ఇప్పుడు ఉన్న జల వనరులు (లేక్స్), రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను దెబ్బతీయడం లేదని స్పష్టమవుతోంది. 3. ఆ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకునేందుకు 2025, ఫిబ్రవరి 28న టీజీఐఐసీ =ఖీూ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) జారీ చేసింది.

4. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది

# హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. భయంతో జనం పరుగులు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఇటీవల పలు ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక వాడ ఉన్న ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సరైన రక్షణ చర్యలు పాటించకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సోమవారం నాచారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బీవైసీ ఫ్యాబ్రికేషన్స్ పరిశ్రమలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు. పొగలు దట్టంగా వ్యాపించడంతో అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. చట్టూ పక్కల ప్రాంతాల్లో పొగ వ్యాపించి స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం

**-మొదటిపేజీ తరువాయి**

రూ. 45 కోట్ల విలువైన 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిస్తున్నాం. ఇతర దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతుంది. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదు. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు చర్చిస్తాం. తెలంగాణలో వరి రైతులకు మేలు జరిగేలా ఆఫ్రికా, సౌత్ ఈస్ట్ ఏసియాలో మార్కెట్ ఎక్స్ ప్లోరర్ చేస్తాం' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీజేపీ టార్గెట్ ఫిక్స్

**-మొదటిపేజీ తరువాయి**

వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేద్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వారిని ఇబ్బంది పెట్టొద్దు

**-మొదటిపేజీ తరువాయి**



యాజమాన్యం ఆరోపించింది. దీంతో హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తెలిపింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధి లేఖ రాశారు. హెచ్‌సీయూ అధ్యక్షుడు జగన్మోహనరావు ఫ్రీ టికెట్స్ కోసం తమను వేధిస్తున్నారంటూ లేఖలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికే పదిశాతం టికెట్లు ఇస్తున్నామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. టికెట్ల కోసం బెదిరిస్తూ మ్యాచ్‌కు ముందు.. కార్పొరేట్ బాక్స్‌లకు తాళం వేశారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. ఐపీఎల్ కోసం స్టేడియం అద్దె మొత్తం చెల్లిస్తున్నా.. (హెచ్‌సీఏ పెత్తనం చేయాలని చూస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అపెక్స్ కౌన్సిల్‌తో చర్చలకు ఏర్పాటు చేయాలని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కోరింది. చర్చలు సఫలం కాకపోతే బీసీసీఐతో చర్చించి వేదికను మార్చుకుంటామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తేల్చిచెప్పింది. ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి బెదిరింపులు ఎదురవుతున్నాయని ఆరోపణలు వచ్చాయని, ఈ అంశంపై తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం కాంప్లిమెంటరీ టిక్కెట్లను కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం కలిగిన ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్సు టిక్కెట్లు కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమేనని, కాబట్టి అదనంగా 20 టిక్కెట్లు కేటాయించాలని అడిగారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో హెచ్‌సీఏ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని ఆదేశించారు.

## 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?




**-మొదటిపేజీ తరువాయి**

స్పందించారు. తాజాగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 'హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది. దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు. 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?. వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు. గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది. ఏబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు. బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యా కమిషన్ పదవులు తీసుకున్న అర్బన్ నక్సల్స్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. భూముల వేలం ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. భూములు అమ్మి పాలించమంటే ఎవరైనా పాలించగలరు. రేషన్ బియ్యానికి ఏడాదికి పది వేల కోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తుంది. కిలోకు 40 రూపాయలు ఇస్తున్నది మోదీ ప్రభుత్వం. కిలోకి పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి హంగామా చేస్తుంది. బీజేపీ కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద ప్రజలకు అవగాహన కల్పించాలి. రేషన్ షాపుల వద్ద మోదీ ఫోటో పెట్టాలి.

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఎంఐఎంకు మద్దతు చెబుతున్నారు. బీఆర్ఎస్‌కి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీలు ఉన్నా ఎందుకు పోటీ చేయడం లేదు?. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే ఎంఐఎంను గెలిపించాలని చూస్తున్నారు. తెలంగాణ సమాజాన్ని ఎంఐఎంకు అప్పగించాలని చూస్తున్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవాలి. మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అంటూ కామెంట్స్ చేశారు.

**ఈటల హెచ్చరిక**


హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్యలతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# సంపాదకీయం

## రివర్స్ గేర్‌లో ఇండో-అమెరికా సంబంధాలు

మొదట విదేశాంగ కార్యదర్శిగా, ప్రస్తుతం విదేశాంగశాఖ మంత్రి గా ఉన్న ఎస్.జైశంకర్ సాయంతో భారత విదేశాంగ విధానాన్ని మార్చేందుకు ప్రధాని మోదీ జరిపిన తీవ్ర ప్రయత్నాలు విఫలమయ్యాయి. అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు మోదీ ట్రంప్‌తో వ్యక్తిగత స్నేహాన్ని పంచుకున్న భావన కలిగించారు. అయితే, 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్' నినాదం ట్రంప్ విజయానికి దోహదపడలేకపోయింది. కానీ, 2025లో ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచినప్పటికీ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం రాలేదు. మోదీకి ఆహ్వానం తెప్పించేందుకు మంత్రి జైశంకర్‌ను అమెరికాకు పంపారు. అయినా, అనుకున్నట్టు జరుగకపోగా, మోదీ స్థానంలో జైశంకర్‌కే ఆహ్వానం అందింది. అంతేకాకుండా, ట్రంప్ తన ప్రసంగంలో భారత దిగుమతులపై మరింత టారిఫ్ విధించనున్నట్టు, గ్రీన్‌కార్డును శాశ్వత నివాస హక్కుగా పరిగణించబోమని స్పష్టంగా చెప్పేశారు. దీంతో ట్రంప్‌ను ప్రసన్నం చేసుకునేందుకు మోదీ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అమెరికా దిగుమతులపై సుంకాలు తగ్గించేందుకు, ముఖ్యంగా టెస్లా కార్లపై సుంకాలను భారీగా తగ్గించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం భారతీయ ఆటోమొబైల్ కంపెనీలైన మహీంద్రా, టాటా, మారుతి వంటివాటిపై ప్రభావం చూపనున్నది. మన దేశం అమెరికాతో వాణిజ్య మిగులును కలిగి ఉన్నది. కొత్త ఒప్పందాల కారణంగా అది కాస్తా లోటుగా మారొచ్చు. ట్రంప్‌ను శాంతింపజేసే ప్రయత్నంలో భాగంగా మోదీ అమెరికా పర్యటనకు ముందు ఆర్థికమంత్రి నిర్మల హార్లే డేవిడ్సన్ మోటార్ సైకిళ్లపై దిగుమతి సుంకాన్ని 50 శాతం, టెస్లా కార్లపై 85 శాతం తగ్గించారు. ఈ ఏడాది నుంచి భారత దేశానికి 'మిలటరీ సేల్స్' (రక్షణ ఉత్పత్తులు)ను అనేక బిలియన్ డాలర్లకు పెంచనున్నట్టు ట్రంప్ చెప్పారు. దీన్ని కూడా అశుభసూచకంగానే భావించాలి. ఈ ఒప్పందాల పర్యవసానాలు భారత ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అలాగే, ఎఫ్-16 విమానాల నిర్వహణ కోసం పాకిస్థాన్‌కు 397 మిలియన్ డాలర్లు కేటాయించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయం.. మోదీ దౌత్య సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నది. భారత భద్రతకు ప్రమాదం కలిగించే పాకిస్థాన్‌కు సహాయం చేయాలనే అమెరికా నిర్ణయంపై నిరసన తెలియజేసే ధైర్యం కూడా మోదీకి లేకుండాపోయింది. ఏప్రిల్ 2 నుంచి పరస్పర టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. ఇది భారత జీడీపీ వృద్ధి రేటును 0.5 శాతం నుంచి 0.6 శాతం వరకు దెబ్బతీయవచ్చు. అంతేకాకుండా, అమెరికా నుంచి ఎఫ్-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తే, భారతదేశంలోని స్వదేశీ తయారీ తేజస్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉన్నది. రష్యా భారత్‌లోనే ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసేందుకు సిద్ధంగా ఉండగా.. మోదీ మాత్రం అమెరికా వైపు మొగ్గు చూపడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమనే చెప్పాలి. అమెరికా నుంచి మక్కజొన్న, సోయాబీన్ల దిగుమతులను పెంచేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటే, భారతీయ రైతులు తట్టుకోలేరు. దిగుమతి సుంకాలను తగ్గిస్తే, భారత వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుంది. అమెరికా కాంగ్రెస్ ఉమ్మడి సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. 'భారతదేశం 100 శాతం దిగుమతి సుంకం విధిస్తున్నది. ఇది అన్యాయం. ఏప్రిల్ 2 నుంచి భారత్ మాకు ఎంత పన్ను వేస్తే, మేమూ అంతే పన్ను వేస్తాం' అని తీవ్రంగా హెచ్చరించారు. ట్రంప్ ముందు మోదీ పూర్తిగా తలొంచినట్టు కనిపించారు. దీంతో 'భారత్ ఫస్ట్', 'జాతీయ ప్రయోజనాలు ఫస్ట్' అనే నినాదాలు నిస్సారంగా మారిపోయాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో 2005లో ఇండియా-అమెరికా డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్ కుదిరింది. దీనిద్వారా సీ-130 జే, సీ-17 గ్లోబ్ మాస్టర్ వంటి రక్షణ కొనుగోళ్లను భారత్ సాధించింది. అలాగే, 2008లో జరిగిన ఇండో-అమెరికా సివిల్ న్యూక్లియర్ ఒప్పందం అణుశక్తి రంగంలో భారత దేశానికి పెద్ద మైలురాయి అయింది. కానీ, మోదీ ప్రభుత్వం అమెరికా వాణిజ్య ఒత్తిళ్లకు లొంగిపోవడంతో, దేశ భద్రతా ప్రయోజనాలు, ఆర్థిక భవిష్యత్తు ప్రమాదంలో పడింది. మోదీ, ఆరెస్సెస్ థింక్ ట్యాంక్ కలిసి ప్రభుత్వానికి కొత్త వ్యూహాన్ని రూపొందించాల్సిన సమయం ఆసన్నమైంది. అర్థవంతమైన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్న విదేశాంగ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# శరీర ధర్మశాస్త్ర పితామహుడు



శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 - జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించేవారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు.

గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళు తుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. 1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు - సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ - ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూచి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

# డిజిటల్ ప్రపంచం ప్రతిక్షణం ఫూల్స్ అవుతూనే ఉన్నాం !

"తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోలికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది". ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా ! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేయినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే. నేటి డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుడు నిత్యం ఫూల్ అవుతూనే ఉన్నాడు. ఒకటి కొంటే వంద ఉచితం అంటూ ఊదరగొట్టడం, అందమైన అబద్ధాల ప్రకటనలతో మోసాలు చేయడం, మా రుద్రాక్షలు కొంటే మీకు అదృష్ట దేవత అంటువ్యాధి వలె సోకుతుందంటూ పలు విధాలుగా మనం వినియోగదారులుగా నిత్యం సత్యంగా ఫూల్ అవుతూనే ఉన్నాం. అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున "ఏప్రిల్ ఫూల్స్ డే" లేదా "ఆల్ ఫూల్స్ డే" నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలం పాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం, చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపై వార్తలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం "ఆల్ ఫూల్స్ డే"కు మాత్రమే సొంతం. చారిత్రక నేపథ్యాలను తవ్వి చూస్తే ఏప్రిల్ ఫూల్స్ డే జననం 1582కు చెందుతుంది. ఫ్రాన్స్‌లో 01 ఏప్రిల్ రోజున ప్రారంభం అయ్యే జూలియన్ క్యాలెండర్ నుంచి 01 జనవరిన ప్రారంభమయ్యే గ్రిగోరియన్ క్యాలండర్‌కు మారిన సందర్భంలో ప్రజల కొంత అసౌకర్యానికి లోనుకావడం, ఈ మార్పును అర్థం చేసుకోలేదని వారిని ఏప్రిల్ ఫూల్‌గా గేలి చేయడం ఆచారంగా మారి, కాల క్రమంలో అన్ని దేశాలకు విస్తరించడంతో ఏప్రిల్ ఫూల్ డే బహుళ ప్రచారంలోకి వచ్చింది. మరో వివరణ ప్రకారం హిలారీ అనే పురాతన రోమ్ పండుగలో రుతువులు మారుతూ వాతావరణ మార్పులు అసంబద్ధంగా ఉండడంతో ఏప్రిల్ ఫూల్ అంటూ ఒకరినొకరు ఆట పట్టించుకోవడం జరిగేదని కూడా తెలుపబడింది. బైబిల్ ఆచారం ప్రకారం 'నోహ్' అనే పాత్ర తొలి ఏప్రిల్ ఫూల్ అయ్యాడని తెలుపుతున్నది. వ్యాపార సామ్రాజ్యాలు, క్రీడలు, రెస్టారెంట్లు లాంటి అనేక స్థలాల్లో కూడా 01 ఏప్రిల్ రోజున ఆల్ ఫూల్స్ డేను సరదాగా ప్రదర్శించడం జరుగుతూ వస్తున్నది. హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్తవ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది. నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మన వల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం. దైనందిన వేగవంతమైన జీవన విధానం లోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసంగా గడుపుదాం.



## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

పంచేంద్రియాల్లోకి నేత్రాలు ప్రధానమైనవి మనకు తెలుసు. చూపు మందగిస్తే బతుకు చీకటిమయం అవుతుంది. చూపు కలిగిన వారికి దృష్టి ప్రాధాన్యం పెద్దగా అర్థం కాదు. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు దృష్టి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 10 మిలియన్లకు పైగా భారతీయులు కూడా ఉండడం విచారకరం. రాజస్థాన్, ఎంపీ రాష్ట్రాల్లో అంధత్వ సమస్య ఎక్కువగా ఉన్నది. అంధత్వ నివారణకు తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు నేత్ర సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01 - 07 ఏప్రిల్ వరకు దేశవ్యాప్తంగా "అంధత్వ నివారణ వారోత్సవాలు (ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వీక్)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అంధత్వ నివారణ, అంధ పాఠశాలల నిర్వహణ, హక్కుల పరిరక్షణ, నేత్రదాన ఉద్యమాలు, అంధులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పన లాంటి చర్యలు తీసుకోవడం నేటి ప్రభుత్వాల, పౌర సమాజ కనీస బాధ్యత అని తెలపడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. నేత్ర ఆరోగ్య ప్రాధాన్యతను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 08 అక్టోబర్ రోజున "ప్రపంచ దృష్టి దినం", మార్చి 07 నుంచి 13 వరకు "ప్రపంచ గ్లకోమా వారం", అక్టోబర్ నెలను "అంధత్వ అవగాహన మాసం"గా పాటించడం జరుగుతున్నది. అంధత్వం మూడు రకాలుగా కనిపిస్తుంది. వీటిలో ట్రకోమా, కాటరాక్ట్, విటమిన్-ఏ లోపం కారణాలతో అంధత్వ సమస్య ఉత్పన్నం అవుతున్నది. డబ్ల్యూహెచ్ఓ చేపట్టిన "రైట్ టు సైట్ (దృష్టి హక్కు)" నినాదంతో అంధత్వ నివారణ చర్యలు కొనసాగుతున్నాయి. విటమిన్-ఏ లోపం కారణంగా వచ్చే అంధత్వం నివారించదగినదని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలి. నేత్ర ఆరోగ్య పరిరక్షణ, నేత్ర రుగ్మతల చికిత్స, దృష్టి దోషం ఉన్న మేధావుల విజయగాథలు, నేత్ర ఈరోగ్య పరిరక్షణ పరిశోధనలు, స్వచ్ఛంద సంస్థల సహకారం లాంటి అంశాల్లో శ్రద్ధ వహించడం వల్ల సత్ఫలితాలు కనిపిస్తాయని తెలుసుకోవాలి. గ్లకోమా, కంటి శుక్లాలు, కండ్ల కలకలకు వైద్యం సకాలంలో అందితే అంధత్వం రాకుండా కాపాడుకోవచ్చు. కంప్యూటర్, ల్యాబ్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్ లాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను గంటల తరబడి వాడడంతో నేత్ర సమస్యలు ఉత్పన్నమవుతాయి. అంధత్వ సమస్యలు 80 శాతం వరకు నివారించదగినవే. వయస్సు 50 ఏండ్లు దాటిన వారికి నేత్ర సమస్యలు అధికంగా కనిపిస్తాయి.

# రంజాన్ కిట్లను పంపిణీ చేసిన ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్







**బెల్లంపల్లి,మార్చి 31(సూర్యరేఖ)** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ 13వ వార్డులోని ముస్లింలకు తన సొంత ఖర్చులతో తన నివాసంలో బట్టల పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఎ సలీం, అనీఫ్ బాయ్, ఉస్మాన్, ముజీబ్, షరీఫ్, అనుబాయ్, అనీఫ్,ఖదీర్, ఖలీల్, ఆరిఫ్, బాబా, ముస్లిం మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు.ఈ సంద ర్భంగా బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ. రంజాన్ పండుగ తోఫా ఇవ్వడం వారికి చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.తన సొంత ఖర్చులతో ప్రతి ఏటా సద్దుల బతుకమ్మ దసరా,రంజాన్ పండుగకు బట్టలు పంపిణీ చేస్తానని,అలాగే వార్డు ప్రజలందరూ ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యను, పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహాయ సహకారాలతో 13వ వార్డు అభివృద్ధి పనులను జరుపుకున్నామని,రాబోయే కాలంలో ఎమ్మెల్యే సహాయ సహకారాలతో 13వ వార్డు రూపురేఖలు మారుస్తామని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు





**బెల్లంపల్లి,మార్చి 31(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా అశోక్ నగర్ ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ...ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు.శాంతి చిహ్నంగా అవతరించిన ప్రవర్త మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం,మానవ జాతిని ప్రేమించి వారికి శాంతి మార్గంలో బోధనలు చేసి స్వర్గానికి దారి చూపే,కార్యాలను చేయాలని బోధించారు. ఆయనపై,అవతరించిన దివ్య ఖురాన్ నెలలోనే అవతరించింది అందుకే ఈ నెలకు ప్రత్యేకంగా రంజాన్ మాసం ఉపవాసాలు ఉండి,దైవం అనుగ్రహం కోసం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్, కాంగ్రెస్ నాతరి స్వామి,టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య,ముస్లిం సహోదరులకు గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం


**ఏప్రిల్ 3న జరిగే దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి..**

**సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగె రమేష్ కురుమ**




**ఉప్పల్,మార్చి31(సూర్యరేఖ)** ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో కురుమ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోయే కురుమ సంఘం ఎన్నికలలో అందరూ ఐక్యంగా ఉండి రాష్ట్ర ఎన్నికలలో పాల్గొనుటకు కురుమ కులజులందరూ సంఘ సభ్యత్వం పెద్ద ఎత్తున చేయించాలని, మన ఐక్యతను చాటాలని గొరిగే రమేష్ పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ మాట్లాడుతూ... కురుమలు అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కోరారు.అంతా ఐక్యంగా ఉండి కురుమ సంఘం సభ్యత్వంలో పాల్గొని రాబోయే డివిజన్ ఎన్నికలలో సభ్యత్వం తీసుకొని ఎన్నికలలో పాల్గొని జోన్,జిల్లా,రాష్ట్ర స్థాయి ఎన్నికలలో పోటీ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ, ఉప్పల్ జోన్ లోని 10 డివిజన్లో గల అధ్యక్ష కార్యదర్శులకు సంఘ సభ్యత్వ పుస్తకాలు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి జోన్ లో కులాజుల అందరి సభ్యత్వం చేయించి మన సత్తా చాటాలని కోరారు. ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని డివిజన్ ఎన్నికలలో చురుకుగా పాల్గొని అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి,సంయుక్త కార్యదర్శి,సహాయ కార్యదర్శి,కోశాధికారి,సభ్యుల ఎన్నికలలో పోటీ చేసి నామినేషన్ వేయాలని కోరారు.నామినేషన్ వేసిన తర్వాత సభ్యులందరూ సహకరించి కుల ఐక్యత చాటీ మన అందరం ఒకే కుటుంబ సభ్యులం కాబట్టి మన అందరం ఏకాభిప్రాయానికి వచ్చి ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరారు. ఏప్రిల్ 3 వ తేదీ రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి మహెూత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉప్పల్ జోన్ లోని కురుమ కులజులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గొరిగే బక్కయ్య కురుమ జ్ఞాపకార్థంగా రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ,కురుమ విద్యార్థుల శిక్షణ కోసం ఉప్పల్ కురుమ సంఘానికి డెల్ కంప్యూటర్ ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ ఉపాధ్యక్షులు బెల్లం గట్టయ్య కురుమ,గొరిగేపెద్ద మల్లేష్ కురుమ,ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలుకురుమ,గోపు సదానంద్ కురుమ,కొల్లు బాలరాజు కురుమ,సంయుక్త కార్యదర్శి కొండ్ర హనుమంతు కురుమ,ఉప్పల్ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ వెలుగు గుట్ట దేవాలయ చైర్మన్ జన్నీ రఘు కురుమ,మహిళా అధ్యక్షురాలు బండారి మంజుల కురుమ,జనరల్ సెక్రటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ, మోటే నరసింహ కురుమ,సాగ పెంటయ్య కురుమ, రావుల జంగయ్య కురుమ బాలం బిక్షపతి కురుమ, శీతాల వీరస్వామి కురుమ,బొడ్డు నాగమల్లయ్య కురుమ,నోముల మైసయ్య కురుమ,ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ కమలాకర్ కురుమ,డాక్టర్ బర్ల మహేందర్ కురుమ,జోన్ యూత్ ప్రెసిడెంట్ భూమండ్ల శ్రీశైలం కురుమ,ప్రచార కార్యదర్శి కర్రే శ్రీనివాస్ కురుమ,యూత్ మాజీ అధ్యక్షులు గొరిగే ఐలేష్ కురుమ,కోరే నాగేష్ కురుమ,మేకల జ్ఞానేశ్వర్ కురుమ,కోశిక సత్యనారాయణ కురుమ, కంచర్ల పరుశురాం కురుమ,చిందాల శ్రీశైలం కురుమ బట్కిరి చంద్రశేఖర్,బర్ల బాల్ రాజ్ కురుమ, అడ్వకేట్ గొరిగే దేవేందర్ కురుమ, అడ్వకేట్ బచ్చ శివకుమార్ కురుమ, గుంటి అయిలయ్య, కనకయ్య కురుమ, చర్లపెల్లి కృష్ణ కురుమ,బండ వెంకటేష్ కురుమ, మరాటి బాలరాజ్ కురుమ,కర్రే నారాయణ కురుమ, పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..



**నిజాంపేట,మార్చి31(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకు న్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లింమత పెద్ద జనాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు నిర్వహించి సోమవారం నెలవంక కనబడడంతో రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలను పూర్తి చేసుకొని ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలాయి బలాయ్ చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మతసామ రస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగను కొలుస్తామని అల్లా దయవల్ల మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దువా చేశామ న్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షాబుద్దీన్, ఇబ్రహీం, మైనుద్దీన్,ఇక్బాల్,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్,తలహా,షాదుల్, అమర్, సిద్ధిక్, ఫాజిల్, బాబుమియా,షాదుల్లా,రఫీ,అఫ్జల్,సులేమాన్,తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకై ఆర్థిక సాయం అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,మార్చి31(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కమ్మరి నర్సింలు చారి (20) జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ జిల్లా ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణ సహాయం కింద మృతిని దహన సంస్కారాలకై మృతుని కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మౌవురం రాజు,గేరిగంటి లక్ష్మి నర్సింలు,తాడెం మల్లేశం,నాయిని లక్ష్మణ్,బజార్ వైన్స్ తిరుమల గౌడ్, ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నానమ్మ మందలించడంతో మనస్థాపం చెంది యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య..





**నిజాంపేట,మార్చి31(సూర్యరేఖ)** యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కమ్మరి నర్సింలుచారి (20) తన తల్లి చిన్నప్పుడే చనిపోవడంతో తన నానమ్మ కమ్మరి కమలమ్మతోనే ఉండేవాడు.అప్పటినుండి అతడిని నానమ్మ పోషిస్తుంది.కమలమ్మకి వయస్సు పైబడటంతో తాను పని చేయడం వీలుకాక నిన్ను పోషించడం నాతో కాదని పని చేసుకోమని అతనిని మందలించగా మనస్థాపం చెంది క్షణికవేశంలో తన ఇంటికి అనుకోని ఉన్న సెట్టర్ పై కప్పుకి సపోర్టుగా ఉన్న కర్రకి,చీరతో ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది.మృతుడి నానమ్మ కమ్మరి కమలమ్మ,ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.అందరితో కలివిడిగా ఉండే నర్సింలు, చిన్న వయస్సులోనే మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని అంత్యక్రియలలో తోటి స్నేహితులతో గ్రామస్తులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నాయకులతో కలిసి రంజాన్ పండుగను జరుపుకున్న కార్పొరేటర్ రజితరెడ్డి,పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,మార్చి 31 (సూర్యరేఖ)**రంజాన్ పండగ సందర్భంగా హబ్సిగూడ రామంతాపూర్ ,ఉప్పల్ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌఫిక్, జావీద్, పీరంభి,అసిఫ్ ఇంటికి స్థానిక నాయకుల తో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగను ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి జరుపుకున్నారు.కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా సాయి భోజన్.






**బెల్లంపల్లిలో పలుచోట్ల అన్నార్తులకు అన్నదానం పంపిణీ..**

**బెల్లంపల్లి,మార్చి 31 (సూర్యరేఖ)** రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్,కాల్ టెక్స్, బజార్ ఏరియాలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నార్తులకు సాయిభోజన్ అన్నదానం పంచినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా అన్నార్తులు సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అందులోనే దైవత్వం ప్రతీ మతం సాటి మనిషికి సహాయం చేయమని చెప్తోందని,అన్ని మతాల సారం ఒకటేనని ప్రపంచానికి చాటిచెప్పిన శ్రీ షిరిడి సాయిబాబా మాటలే స్ఫూర్తిగా భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆకలితో ఉన్న వారందరికీ అన్నం పెట్టాలని ప్రయత్నిస్తోందని అన్నారు.అందులోనే దైవత్వాన్ని చూస్తోందని భాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు.ప్రతీ సందర్భాన్ని పురస్కరించుకొని నిత్యం అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు చేసే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

**అన్నదానం చేద్దాం రండి..**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్న వారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం,సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య,శ్రవిద్య,త్రయాక్షర్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు సేవకులు స్రవంతి,సాయి మనోజ్ఞ త్రవిద్య, శ్రవిద్య,త్రయాక్షర్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# ఆల్ఫా డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్,మార్చి 31 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ పద్మావతికాలనీలో సోమవారం ఆల్ఫా డెంటల్ హాస్పిటల్ని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ సింధుజ ప్రదీప్ కి శుభాకాంక్షలు తెలియజేసి,రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మోదుగు మోహన్ రెడ్డి,పద్మావతి కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, పూజారి హనుమంత్, నరసింహా రెడ్డి, సుబ్బారెడ్డి ప్రవీణ్, మల్లేష్, అభిషేక్ రెడ్డి, మాశెట్టి రాఘవేంద్ర, మంద సుమన్ రెడ్డి, హరి,ప్రశాంత్ రెడ్డి,పాల్గొన్నారు

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

**ఉప్పల్,మార్చి 31 (సూర్యరేఖ)** రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కైలాసగిరి నివాసి నిసార్ అహ్మద్ గోరి ఇంటికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి,వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి,లు రంజాన్ పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి,నవీన్ గౌడ్,భూపాల్ గౌడ్,అమరేందర్ రెడ్డి,దండెం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం హోమియోపతి ఆసుపత్రి రీసెర్చ్ కేంద్రం ఇంచార్జి డాక్టర్ వి.శ్రీదేవి పదవీ విరమణ వీడ్కోలు సభ..

**శ్రీదేవి దంపతులను ఘనంగా సత్కరించిన డాక్టర్ లింగరాజు**




**ఉప్పల్,మార్చి 31(సూర్యరేఖ)** రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి రీసెర్చ్ కేంద్రం ఇంచార్జీ డాక్టర్ వి.శ్రీదేవి పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్ అదనపు డైరెక్టర్ లింగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీదేవి దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. లింగరాజు మాట్లాడుతూ...క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారనిన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని,ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమములో హోమియో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ,ఫార్మసీ ఇంచార్జీ డాక్టర్ రాంచందర్, తెలంగాణ హోమియో వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పార్థసారథి,హోమియోపతి కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపకుని అభినందనలు

**తెలిపిన ఏసీపి రవికుమార్.**



**బెల్లంపల్లి,మార్చి31(సూర్యరేఖ)** తాజ్ బాబా సేవా సమితి కార్యక్రమాలు అభినందనీయం అని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ రవికుమార్ తెలిపారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా బెల్లంపల్లిలోని ఈదగ్గా వద్ద తాజ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో జ్యూస్ ను అందించారు. కాగా పోలీసు విధుల్లో భాగంగా ఏసీపీ రవికుమార్ జ్యూస్ పంపిణి చేసే ప్రాంతానికి వచ్చి,తాజ్ బాబా సమితి అధ్యక్షులు ఉస్మాన్ పాషాను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఇటీవల తాజ్ బాబా సేవా సమితి చేసే కార్యక్రమాలను సోషల్ మీడియా, పత్రికలలో వారిని అభినందించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1టౌన్ సీఐ దేవయ్య కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ జ్యోతి పూర్వ విద్యార్థులకు స్నేహ రత్న అవార్డుల ప్రధానం




**ఉప్పల్,మార్చి31 (సూర్యరేఖ)** సామాజిక రంగంలో చురుగ్గా పనిచేసిన, ప్రజలకు మంచి సేవ చేసిన పూర్వ విద్యార్థుల కోసం రామంతపూర్ ఆనంద్ జ్యోతి పూర్వ విద్యార్థుల బృందం స్నేహరత్న అవార్డులను ప్రదానం చేసింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం శ్రీనివాసపురం కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ అవార్డులకు 19 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్,రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,ఆనంద్ జ్యోతి పాఠశాల ప్రతినిధి కనిగిరి ఎస్ఎన్ ప్రసాద్ పాల్గొని పూర్వ విద్యార్థుల అవార్డుల కమిటీ విజయ్ కుమార్,నవీన్,మూర్తి,కుమార్,లకు అవార్డులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం సంక్షేమ సంఘం మూర్తి, జిఎస్ఎన్ మిస్టర్ విజయ్ కుమార్,నవీన్,మూర్తి,విజయలక్ష్మి, సరిత, శంకర్,ఉపేందర్ పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ యువనేత బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు





## వేడుకలకు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 31(సూర్యరేఖ)** చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం చర్లపల్లి డివిజన్ సిరి గార్డెన్ లో జరిగిన వేడుకల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కేక్ కట్ చేయించి మహేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. నిరంతరం ప్రజా సేవలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, హెచ్.బికాలనీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ రామంతపూర్ హబ్సిగూడ చిల్కానగర్ నాచారం,హెచ్.బి కాలనీ తదితర డివిజన్లకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహేష్ గౌడ్ని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిల్కానగర్ ఈద్గాలో ప్రత్యేక రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత




**చిలుకానగర్,మార్చి31(సూర్యరేఖ)**రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం చిల్కానగర్ ఈద్గా లో జరిగిన ప్రత్యేక రంజాన్ ప్రార్థనల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం అల్తాఫ్ బాయ్,మెహమూద్ వారి ఇంటికి వెళ్లి కార్పొరేటర్ బన్నాల గీత,రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భక్తి,శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్న ముస్లిం సోదరులు

**పలుచోట్ల శాంతియుతంగా నిరాశనలు..**
**వక్ఫ్ బోర్డ సంబంధించిన ఆస్తి ముస్లింలదే..**
**ఇప్పటికైనా బిజెపి మతతత్వ రాజకీయాలు మానుకోవాలి..**
**బిజెపి రాజకీయంలోకి వచ్చినప్పటి నుండే మతతత్వ ఘర్షణలు దేశ అల్లో కల్లోలం..**
**దేశంలో ముస్లింలంతా ఏకమై పోరాడాలి..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మార్చి 31(సూర్యరేఖ)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల్,నిర్మల్, ఆసిఫాబాద్,ఆదిలాబాద్ జిల్లాలలో పలు మండలాలలో సైతం ముస్లింలు నెల రోజులు కఠిన ఉపవాస దీక్ష పాటించి సోమవారం ప్రశాంతంగా, శాంతియుతంగా రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.కొన్ని చోట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ముస్లింలకు ఇబ్బందికరమైనటువంటి చట్టాలలో ఒకటైన వక్ఫ్ బోర్డు ఆస్తిపై చేతులకు నల్ల బ్యాడ్జీలను కట్టుకొని శాంతియుతంగా నిరాశన తెలిపారు.ఇందులో జన్నారం ఈద్గాలో ముస్లింలు నమాజ్ పూర్తిచేసుకుని శాంతియుతంగా నిరాశన తెలిపారు.పలు చోట్ల కేంద్ర ప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ...జాను జాగో ముస్లిం డెవలప్మెంట్ కేంద్ర కమిటీ సభ్యులు జమీర్ అహ్మద్ మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ముస్లింలపై ఏదో ఒక రకంగా ఇబ్బందికరమైనటువంటి చట్టాలను ప్రవేశపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన తెలిపారు.ఇంత దేవాలయ కమిటీలలో హిందువులే మెంబర్లు,క్రిస్టియన్ కమిటీలలో క్రిస్టియన్స్ కమిటీ మెంబర్లు ఉన్నప్పుడు ముస్లిం వక్ఫ్ బోర్డ్ కమిటీలో ముస్లిం ఇతరులను పెట్టడం ఇది బిజెపి ముస్లింలతో ముమ్మటికి కక్ష సాధింపు చర్యలే అని ఆయన తెలిపారు.అన్ని వర్గాల వారు తమ తమ రిజర్వేషన్లు తమ హక్కుల గురించి సంఘాలు ఏర్పాటు చేసి కొట్లాడుతూ..తమ హక్కుల సాధనకై పోరాడుతుంటే ముస్లింలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉండటం వల్లనే ఈరోజు ముస్లింలలో ఈ పరిస్థితి ఏర్పడుతుందని, ముస్లింలంతా ఏకమై తమ హక్కుల పోరాటానికి సిద్ధమైనప్పుడే ఇలాంటి మతతత్వ పార్టీలు తెచ్చే భూటాకపు బిల్లులను ఎదుర్కోవచ్చని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్,విహెచ్పి లాంటి టెర్రరిస్టు పార్టీలను పెంచి పోషిస్తుందని రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా ఆ పార్టీలు చెప్పే బాటలోనే బిజెపి నడుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయస్థానాలలో సైతం కొంతమంది బిజెపి పార్టీకి తొత్తుగా ప్రవర్తిస్తున్నారని పార్టీ భావం చూపించకుండా రాజ్యాంగం,ముస్లింల బోర్డు ప్రకారం భారతదేశంలో మత స్వచ్ఛ ఎవరి హక్కులు వారు పాటించేటట్టు న్యాయస్థానాలు ప్రవర్తించాలని ఒక వర్గం వారిని మతతత్వ పార్టీలు ఇబ్బంది పెడుతుంటే అలాంటి పార్టీలకు బుద్ధి వచ్చేటట్టు న్యాయస్థానాలు సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు.ముస్లిం హక్కులపై ఎవరు నోరు విప్పితే వారు ముస్లింలను రెచ్చగొడుతున్నారు.వీరికి టెర్రరిస్టు భావాలు ఉన్నాయ అని కొంతమంది బిజెపి నాయకులు చెప్పడం అది వారి సిగ్గుచేటుతనంగా భావించాలి. హిందువులను ఇతర వర్గాల వారిని రెచ్చగొట్టేటట్టు మాట్లాడుతున్న బిజెపి నాయకులను ఏమనాలి మరి ముస్లింలు తమ హక్కుల సాధనకై పోరాడితే వారు రెచ్చగొడుతున్నారు. టెర్రరిస్ట్ భావాలు అని వారిని నోరు మెదపకుండా చేయాలని అనుకుంటున్నారని,ఇది మీ పార్టీ వల్ల



కాని పని అని అర్థం చేసుకోవాలి,ముస్లింలంతా ఏకతాటిగా పోరాటం మొదలు పెడితే బిజెపి తట్టుకోలేదని హెచ్చరించారు.మా సహనాన్ని పరీక్షించకూడదని తెలిపారు.బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి దేశంలో ఏదో ఒకచోట మత కలోహాలు పాము కొరల్ల చాచుకుపోతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ముస్లిం సోదరులారా ఇప్పటికైనా అర్థం చేసుకొని మన మతంపై జరిగేటటువంటి ఆరాచకాలను బూటకపు బిల్లులను ఎదుర్కోవడా నికి ఏకమై పోరాడాలి ఇది మన మతానికి మన ఆస్తి హక్కు సంబంధించిన విషయం కాబట్టి దీనిలో పార్టీ బేధాలు చూపించకుండా అందరూ ఏకం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు..



**అందోల్,మార్చి 31(సూర్యరేఖ)** రాయికోడ్ మండలం నాగ్వర్ గ్రామంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.నాగ్వర్ లోని మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు.ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు రోషన్,మైనార్టీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శికి సన్మానం..




**బెల్లంపల్లి,మార్చి31(సూర్యరేఖ)**బెల్లంపల్లి బార్ అసోసియేషన్ నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సీనియర్ న్యాయవాది అంకేం శివకుమార్,కార్యదర్శి చేను రవి కుమార్లను సోమవారం పలువురు పులా బుకే శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని పేర్కొన్నారు.ఐబీ తాండూరు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ సాలిగామ మల్లన్న,ఉఫాధ్యాక్షుడు ఈర్ల శ్రీనివాస్ బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకురి సదానందం, టిడిపి పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ ఆవుల చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కామారెడ్డి,మార్చి31(సూర్యరేఖ)** రంజాన్ పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు కన్నయ్య, రామకృష్ణ మలిపిశెట్టి భాస్కర్ లు షబ్బీర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు.కాగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కోర్టు సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# రంజాన్ పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు షేక్ మదర్ వలి





**ఉప్పల్,మార్చి31(సూర్యరేఖ)** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ లో దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప్పల్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు షేక్ బుడే సాహెబ్ తనయుడు టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మదర్ వలి తన నివాసం వద్ద ప్రతి ఏటా లాగే పారిశుద్ధ్య కార్మికులకు,పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సల్ల రాజిరెడ్డి, బోరంపేట కృష్ణ,వినోద్ ముదిరాజ్, మురళీకృష్ణ,బొట్టు రాజేష్, లు షేక్ మదర్ వలి కుటుంబ సభ్యులతో కలిసి చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బోరంపేట జయకృష్ణ, సుధాకర్ రెడ్డి,బూర్గుల రమేష్,కొంపల్లి బాలరాజు, బూర్గుల వేణు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాగ్వర్ గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు





**అందోల్,మార్చి 31(సూర్యరేఖ)** రంజాన్ పర్వదిన వేడుకలను రాయికోడ్ మండలం నాగ్వర్ గ్రామంలో పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మసీద్ ఇమామ్ రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు.ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని,తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు.ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలిపట్లోళ్ల సాదత్ పటేల్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, అనిల్ ముదిరాజ్, మైనార్టీ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**నాచారం,మార్చి 31 (సూర్యరేఖ)** నాచారం ప్రధాన రహదారి మహంకాళి ఆలయం ఎదురుగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం భారాస మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.వేసవిలో పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రం దోహద పడుతుందన్నారు. బాటసారుల ఆకలి తీర్చాలన్నా ట్రస్టు లక్ష్యం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు.ఏ రంగంలోనైనా సేవ చేయడం ద్వారానే సంతోషం కలుగుతుందన్నారు.తమ వంతు సామాజిక బాధ్యతగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ...ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి 3500-4000 మందికి 60 రోజులపాటు అంబలి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగ కిషోర్ అధ్యక్షుడు అరవింద్,ప్రధాన కార్యదర్శి రామ్ రాజ్, కోశాధికారి జె.నరసింహారావు ట్రస్టు ప్రతినిధులు సంతోష్ అరవింద్,హెూప్సన్,అభిరామ్, భరత్ నేతలు పాల్గొన్నారు.

## బోరుబావి వేయించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



**శివంపేట,మార్చి31(సూర్య రేఖ)**శివంపేట మండలం పెద్ద గొట్టుముక్కల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నాపూర్ గొల్ల రవి తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది.పెద్దమ్మతల్లి కృపతో అత్యధిక నీళ్లు పడటం జరిగింది.గొల్ల రవి గారికి ముదిరాజ్ సంఘం తరపున,గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.

## గిరిజన భాషను అధికార భాషగా అసెంబ్లీలో ఆమోదం..

**సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన నిజాంపేట కాంగ్రెస్ యువజన నాయకులు వినోద్ నాయక్..**



**నిజాంపేట,మార్చి31(సూర్యరేఖ)** గోర్ బోలి భాషను భారత రాజ్యాంగం లోని 8వ షెడ్యూలోకి చేర్చి శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కి నిజాంపేట మండల యువజన నాయకులువినోద్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.గిరిజనులకు అండగా నిలుస్తూ గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు.గిరిజన భాషను అధికార భాషగా గుర్తించాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు గిరిజనుల లంబాడి సోదరుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ కోటమ్మ జాతర ఉత్సవాలల్లో బండ్ల ఊరేగింపు..



**రామాయంపేట,మార్చి31(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి గ్రామంలో శ్రీ కోటమ్మ జాతర ఉత్సవాలకు ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆదివారం నాడు గ్రామంలో మహిళలు ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి పెద్ద ఎత్తున సమర్పించారు. అదేవిధంగా జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాడు గ్రామంలో యువకులు పెద్దలు ఆటపాటలతో డప్పు చప్పుల మధ్య వృత్యాలు చేస్తూ పురవీధుల గుండా బండ్ల ఊరేగింపుతో ప్రారంభమై కోటమ్మ దేవాలయం వరకు భారీ సంఖ్యలో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.ఈ జాతరలో మహిళలు పిల్లలు పెద్దలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.అనంతరం శ్రీ కోటమ్మ దేవాలయం చుట్టూ బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామాయంపేట పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్, అంబేడ్కర్ ల జయంతోత్సవాలు హాజరు కావాలని స్వామిగౌడ్‌కు ఆహ్వానం







**రాజేంద్రనగర్,మార్చి31** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లాంటి గొప్ప వారిని తలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు గోకరి అర్జున్ గౌడ్,ఉద్యోగ సంఘాల సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్లు అన్నారు. సోమవారం వారిని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ. మహానీయుల జయంతోత్సవాలను పురస్కరించు కొని స్వామిగౌడ్ తో పాటు పలువురు ప్రముఖులను ఆహ్వానిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్స వాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్, మహనీయుల జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, మాజీ అధ్యక్షులు పచ్చ శ్రీనివాస్,గోల్కొండ రాజ్ కుమార్,పంబాల రాజు మంత్రి చంద్రశేఖర్,గడ్డం సామెల్,ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్, వెంకటరమణ,కవ్వగూడెం జనార్ధన్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషిచేయాలి

**జ్యోతిరావుపూలే ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,మార్చి31** మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...మహనీయుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.విద్య ఆవశ్యతను మొట్టమొదటగా గుర్తించిన వ్యక్తి పూలే అని అన్నారు.ఆ మహనీయునికి ఆయన ఆశయాలను కొనసాగించటమే మనమిచ్చే విలువైన నివాళి అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయులని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కే.కృష్ణమాచారి,మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్,కరణం యాదయ్య ముదిరాజ్,అడికే అర్జున్,భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్,కొండల్ ముదిరాజ్,కాశీగారి యాదగిరి, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధ కృష్ణ,కొంపల్లి జగదీష్,వేముల రమేష్,కె.హరికిషన్ జి,కె కిరణ్ చారి,ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిలు మామిళ్ళ మహేష్, దయానంద్,రాసారీ ప్రశాంత్ గౌడ్, యంజి విజయ్,కోశాధికారి పుంజ్లాల శ్రీనివాస్ గౌడ్,ఉప కోశాధికారి వర్కాల చందు, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబు రావు, సలహాదారులు కాసోజు మల్లేష్ చారి,సంబారపు వెంకటేష్ నేత,రాధా కిషన్, నారాయణ, సురేష్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు

## గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్



**తుర్కయంజాల్,మార్చి31(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలో ఈద్గా రంజాన్ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ సోమవారం ముస్లింల సోదరులతో పాల్గొన్నారు.ధనరాజ్ గౌడ్, మాట్లాడుతూ...రంజాన్ మాసంలో కఠోర నియమాలతో నియమ నిష్టాలతో ఉపవాస దీక్షలను చేపడతారని అన్నారు.మత సామర్ధ్యానికి ప్రతీకగా నిలుస్తాయని,ఇఫ్తార్ విందులో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ,ప్రజల మధ్యలో ఐక్యత పెంచుతుందన్నారు. చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ఉపవాసం దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు.ఈదుల్ పితార్ నమాజ్ ప్రార్ధనలో పాల్గొని ముస్లిం సోదర సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లింలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, క్రమశిక్షణ,ధార్మిక చింతన కలయికనే రంజాన్ మాసం విశిష్టత,మనిషిలోని చెడు భావాన్ని,అధర్మాన్ని ,ద్వేషాలను రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని ఆయన తెలిపారు.అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా,ఇంజాపూర్ గ్రామ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ రహీం,ఉపాఅధ్యక్షులు మహమ్మద్ బురాన్,ఉపాధ్యక్షులు మహమ్మద్ మజర్, మహమ్మద్ యాసీన్,మహమ్మద్ రఫీక్, మహమ్మద్ ఇల్యాస్,మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ షరీఫ్,అంజాద్ ఖాన్,మజీద్, రషీద్, ఐజాజ్, ఫైయాజ్, షారుఖ్,నజీర్,అజారుద్దీన్, ఫెరోజ్,అఫ్రోజ్,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు..



**రామయంపేట,మార్చి31(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో ముస్లిం లు సోదరులు అత్యంత పవిత్రంగా భావించే ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను ఆదివారం నెలవంక దర్శనం ఇవ్వడంతో 40 రోజుల పాటు చేసిన ఉపవాస దీక్షలు నమాజుతో విరమించారు.సోమవారం నాడు రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు మెదక్ చౌరస్తాలో ఉన్న ఈద్గా వద్ద పిల్లలు,పెద్దలు ఉదయం నూతన దుస్తులు ధరించి మసీదుల వద్దకు వెళ్ళి సామూహికంగా ప్రార్ధనలు చేస్తారు.ముస్లింల గురువు రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి వారికి వివరించారు.అనంతరం గతించిన కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులు నివాళులర్పించారు.ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అదేవిదంగా నిరుపేదలకు వారు దానధర్మాలు చేశారు.మత సామరస్యానికి ప్రతీకగా ఈ రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**రామాయంపేట,మార్చి31(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం 21వ వార్షికోత్సవ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ తేదీన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పట్టణ సర్కిల్ కార్యాలయంలో రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని దయా గుణాన్ని ప్రబోధించే పండుగ రంజాన్ షబ్బీర్ అలీ



**కామారెడ్డి,మార్చి31(సూర్యరేఖ)** ధర్మాన్ని,దయ గుణాన్ని ప్రబోధించే పండుగలు రంజాన్ ఒకటని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని షహీ ఈద్గా వద్ద పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ..ముస్లింల పర్వదినం రంజాన్ ప్రపంచవ్యాప్తంగా రంజాన్ సంబరాలు పేదలు ధనవంతులు అన్న సంబంధం లేకుండా అందరూ కలిసి కొత్త బట్టలు ధరించి విందులు చేసుకుంటారని,దేశంలోని ప్రముఖ మసీదుల్లో ప్రార్ధన చేసుకొని ఉపవాసాలు ముగుస్తున్న ముస్లింలు భక్తి ప్రభత్తులతో పండుగ జరుపుకుంటున్నారని,ప్రతి పండగ వెనుక పరమార్ధం ఉంటుందని చెడుపై మంచి సాధించి నా విజయాలను గుర్తు చేసుకోవడం చరిత్ర అని ఆయన అన్నారు.ప్రజలందరూ సుఖశాంతు సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో అందరూ కలిసిమెలిసి ఉండాలని,అల్లాతో కోరుకున్నానని ఆయన అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలదారుల్ని మాచారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయన గృహంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్,పార్టీ అధ్యక్షులు మనిషి నాయక్,పూలరాజు ప్రకాష్ నాయక్,నరేష్,భాస్కర్,రాజు పాల్గొన్నారు.

# స్వార్ధ రాజకీయాల కోసమే పార్టీ మారిన స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్..!







**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బలంగా బీఆర్ఎస్ పార్టీ..**
**పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు..**
**రాబోయే ఉప ఎన్నిక,కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పార్టీ సత్తా చాటడం ఖాయం..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ కురుమ**

**రాజేంద్రనగర్,మార్చి31(సూర్యరేఖ)** రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపిలు ప్రజలను మభ్యపెట్టెందుకే బీఆర్ఎస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి,లు అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టాక పాలన గాడి తప్పిందని వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు శ్రమించాలని వివరించారు.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ నూతన అధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమను వారు సోమవారం నియమించారు.ఈ మేరకు నియామక పత్రాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఎస్.వెంకటేష్ కురుమ కు కార్తీక్ రెడ్డి సమక్షంలో అందజేశారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,లు మాట్లాడుతూ. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శ్రమించాలని అన్నారు.పార్టీ నాయకులను సమన్వయం చేసుకొని ప్రజల సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని,వాటిని స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ మేరకు బీఆర్ఎస్ తరపున ప్రజల పక్షాన నిలబడాలని వారు సూచించారు.పార్టీలో కష్టపడి పనిచేసిన వారికీ తప్పకుండా గుర్తింపు లభిస్తుందని,ఈ మేరకు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు.డివిజన్ అధ్యక్షునిగా ఎస్.వెంకటేష్ ను నియమించడం సంతోషంగా ఉందని,డివిజన్లో పార్టీ ఆయన సారథ్యంలో మరింత బలోపేతం కానుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.అనంతరం మైలార్ దేవులపల్లి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...తాను గతంలో కౌన్సిలర్ గా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను చేశానని గుర్తు చేశారు. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటంలో పనిచేసినట్లు వివరించారు.బీఆర్ఎస్ పార్టీలో కష్టపడిన తనకు డివిజన్ అధ్యక్షునిగా బాధ్యతలను అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. స్థానికంగా పార్టీ బలంగా ఉందని అన్నారు. కొందరు నాయకులు తమ స్వార్థం కోసం పదవులు వచ్చాక పార్టీ మారారని అన్నారు. స్వార్ధపూరిత రాజకీయాల కోసం పార్టీలు మారే నాయకులు పార్టీలో ఉండకపోవడమే మంచిదని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికి ప్పుడు ఎన్నికలు వచ్చినా స్థానికంగా బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయం అనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. స్థానికంగా ఎమ్మెల్యే అభివృద్ధిని గాలికి వదిలేసి స్వప్రయోజనాలను చూసుకుంటున్నారని అన్నారు. దీంతో నియోజకవర్గంలో అభివృద్ధి దారి తప్పిందన్నారు.తిరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాలంటే పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఆయన గుర్తు చేశారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పనిచేస్తానని అన్నారు స్వార్థ ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారినట్లు ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి సమన్వయం చేసుకొని పని



చేస్తామని,ఈ మేరకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సహకరించాలని అన్నారు.త్వరలోనే ఉప ఎన్నిక సైతం స్థానికంగా రానుందని,బిఆర్ఎస్ గెలుపుకు అందరూ కలిసి రావాలన్నారు.దీంతోపాటు గ్రేటర్ ఎన్నికల్లోనూ, బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటేందుకు సన్నద్ధం కావాలన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో డివిజన్లో అనుబంధ కమిటీలను సైతం పూర్తిస్థాయిలో నియమించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,నోముల రాము యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, సూర్యం, వాసు ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,అరుణ్ ముదిరాజ్, మైసిరెడ్డి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఓఆర్ఆర్‌పై మోత

**హైదరాబాద్ :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీల పెరిగాయి. అయితే పెరిగిన ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలను ఐఆర్‌బీ ఇన్ ఫ్రా సంస్థ వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. టోల్ ఛార్జీలు కిలో మీటర్ కు స్వల్పంగా పెంచింది.కారు, జీపు, వ్యాన్, లైట్ వెహికల్స్ కు కిలోమీటర్ కు ఇప్పటి వరకు 2 రూపాయల 34 పైసలు ఉండగా.. ఇప్పుడు పది పైసలు అదనంగా పెంచారు. అంటే ఇక నుంచి కిలోమీటర్ కు 2 రూపాయల 44 పైసల చొప్పున వసూలు చేయనున్నారు. మినీ బస్, ఎల్‌సీవీ వాహనాలకు కిలోమీటర్ కు 20 పైసలు పెంచారు. బస్సు, 2 యాక్సిల్ బస్సులకు కిలో మీటర్ కు 31 పైసలు పెంచారు. భారీ వాహనాలకు కిలోమీటర్ కు 70 పైసలు పెంచుతూ ఐఆర్ బీ నిర్ణయం తీసుకుంది.మినీ బస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు రూ.3.77 పైసల నుంచి రూ.3.94కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. డబుల్ యాక్సిల్ బస్సులకు కి.మీకు రూ.6.69 నుంచి రూ.7కు వరకు పెంచారు. ఓఆర్ఆర్ పై ప్రయాణించే హెవీ వెహికల్స్‌కు కిలోమీటర్ కు రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఛార్జీల పెంపుతో వాహనదారులపై అదనపు భారం పడనుంది.ఓఆర్ఆర్ పై టోల్ వసూలు చేసుకునేందుకు గత ప్రభుత్వం ఐఆర్‌బీ ఇన్ ఫ్రా సంస్థతో టోల్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ పద్ధతిలో 30 ఏళ్లు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు పలు నేషనల్ హైవేలను కలుపుతున్నది. ఔటర్ రింగ్ రోడ్డుపై ఎక్కి దిగడానికి 44 పాయింట్లతో పాటు 22 ఇంటర్ ఎక్స్ ఛేంజ్




జంక్షన్లు ఉంటాయి. ముమ్ముందు అభివృద్ధి అంతా ఓఆర్ఆర్ చుట్టూనే ఉంటుందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ చుట్టు ప్రాంతాల్లో తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. ప్రతి రోజు ఓఆర్ఆర్ పై 1.40 లక్షల నుంచి 1.45 లక్షల వరకు వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఐఆర్ బీ ఇన్ ఫ్రా సంస్థకు నెలకు రూ.60 కోట్లకు పైగానే ఆదాయం వస్తుంది. అయితే, సంస్థ మరింత ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు టోల్ గేట్ ఛార్జీలను తాజాగా పెంచింది. దీంతో సంస్థ మరింత ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలోనే ఓఆర్ఆర్ ను ప్రైవేట్ కు అప్పగించాలని ఏకంగా 30 ఏళ్ల లీజు కోసం రూ.7380 కోట్లకు కట్టబెట్టారు. అయితే ఓఆర్ఆర్ నిర్వహణ భారాన్ని ఐఆర్ బీ ఇన్ ఫ్రా సంస్థకు అప్పగించకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా ఒప్పందం చేసుకున్నారు.

## వివిధ రంగాల యాదవులకు ఉగాది అవార్డులు

**పెద్దపల్లి :** విశ్వవాసు ఉగాది సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ రంగాల విశిష్ట సేవలు అందిస్తున్న యాదవులకు ఉగాది అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు. ప్రతిష్టాత్మకంగా అవార్డుల ప్రదానం జరపడమే కాకుండా వైభవంగా కార్యక్రమం విజయవంతం చేసిన పెద్దపల్లి యాదవ కుల భాంధవులంద రికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా మని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీలారపు పర్వతాలు యాదవ్, సాంస్కృతిక మహాసభ కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ తెలిపారు. సోమవా రం పెద్దపల్లిలో యాదవ చారిటబుల్ ట్రస్టు కార్యాల యంలో మాట్లాడుతూ హైదరాబాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్సులు జెకె శేఖర్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబెర్స్ సందనవేణి మహేందర్ యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన చిలారపు పర్వతాలు యాదవ్, గంట రాములు యాదవ్, దారవేణి పోచం యాదవ్, నర్ల రమేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో అవార్డుల ప్రదానం, ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం, భాక్షాలు, ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యాదవులు ఐక్యత చాటి విజయవంతం చేశారని కొనియాడారు. గొట్టెల కాపరుల సంక్షేమ సంఘం, యోప, మహిళ సంఘం, గ్రాడ్యుయేట్ అసోసియేషన్, యువజన విభాగం, విద్యార్థి విభాగం, అన్ని మండలాల అధ్యక్షులందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,మార్చి31(సూర్య రేఖ)** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 1 వ తేది నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు.కాబట్టి జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

## ఆలయానికి విరాళాల అందజేత



**కామారెడ్డి,మార్చి31(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో వెలిసిన శ్రీ మంగళ గౌరీ సమేత మరకత మహా శివ లింగేశ్వర దేవాలయమునకు దేవునిపల్లి వాసులు నిట్టు ఇంద్రరాని కిషన్ రావు దంపతులు ఆలయ అభివృద్ధి కొరకై రూ.21 వేలను ఇవ్వడం జరిగింది.వీరికి ఆలయ కమిటీ సభ్యులు నెట్టు ఇందిరా,రానీ,కిషన్ రావులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్య క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు నెట్టు వెంకట్రావు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెల్లిన బీసీ శ్రేణులు

ప్రత్యేక రైలుజెండా ఊపి ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్ :** ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు సోమవారం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు ద్వారా వేలాదిగా బీసీ శ్రేణులు తరలివెల్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరిన ప్రత్యేక రైలుజెండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశంలోని ఆమోదించాలని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు, అఖిలపక్ష రాజకీయ నేతలను కూడా ఆహ్వానించా మన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోరాడి మొదటి మెట్టు సాధించాం ఇక బీసీ ఉద్యమాన్ని ఢిల్లీకి విస్తరిస్తున్నాం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేయాలి లేదంటే రెండో నెల జరిగే మహా ధర్నాతో బీసీల బలం ఏందో చూపిస్తాంబిజెపి పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదిస్తే రెండున విజయోత్సవ సభ నిర్వహిస్తామనీ తెలిపారు. లేదంటే దేశవ్యాప్త మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుడతాం50% రిజర్వేషన్ల సీలింగుకు కాలం చెల్లింది అగ్ర వర్ణ రిజర్వేషన్ల కు ఒక న్యాయం బీసీ రిజర్వేషన్లకు ఇంకొక న్యాయమా ? బిజెపి రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఢిల్లీ బిజెపి ద్వంద విధానాలు అవలంబిస్తుంది బీసీ బిల్లు పై ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఆమోదించే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లే బాధ్యత తీసుకోవాలి ఎన్నికల సమయంలో బిజెపి బీసీ సీఎం అంటూ ఇప్పుడు మాత్రం బీసీలకు సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా చేస్తుంది బీసీల ఢిల్లీ పోరుతో దేశంలో పెద్ద చర్చ జరిగేలా ఢిల్లీ గద్దె మీద కూర్చున్న పెద్దలు దిగివచ్చేలా బీసీ మహా ధర్నాను చేపడతామన్నారు.బీసీ ఉద్యమ చరిత్రలో మొదటిసారి ప్రత్యేక రైలు బండి ద్వారా వేలాదిమంది బిసి శ్రేణులు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి చరిత్ర సృష్టించబోతున్నామన్నారు.

# బిజినెస్

## 5.44 లక్షలకే 7 సీటర్ కారు.. 27 కి.మీ మైలేజ్..




మార్కెట్లో బడ్జెట్ విభాగంలో సరసమైన 7 సీట్ల కార్లు వస్తున్నాయి. దీంతో కుటుంబ తరగతిలో వాటి డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ఇప్పుడు అందరూ హ్యాచ్‌బ్యాక్, సెడాన్ కార్లను కొనటం ఆపేసి ఈ చౌకైన 7 సీట్ల కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, కార్ల కంపెనీలు ఇప్పుడు గతంలో కంటే ఈ విభాగంపై ఎక్కువ దృష్టి పెట్టడం ప్రారంభించాయి. ఇప్పుడు మీరు కూడా మీ కుటుంబానికి సరసమైన ధరలో 7 సీట్ల కారు కొనబోతున్నట్లయితే, మారుతి ఈకో కారు మీకు ఉత్తమం అని చెప్పవచ్చు. మారుతి ఈకో కారు 5, 7 సీట్లలో మార్కెట్లో లభిస్తుంది. ఈ కారు శక్తి విషయానికొస్తే.. ఇది 1.2 లీ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మారుతి ఈకో 81హా శక్తిని, 104 చీఎ టార్క్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది జచీ+ ఆప్షన్ లో కూడా అందుబాటులో ఉంది. ఇక మైలేజ్ విషయానికి వస్తే.. మారుతి ఈకో కారు పెట్రోల్ మోడ్‌లో 20 కి.మీ/లీటర్ మైలేజీని అందిస్తుంది. మరోవైపు.. ఈ కారు జచీ+ మోడ్‌లో 27 కి.మీ/కీ.మీ మైలేజీని ఇస్తుంది. భద్రత కోసం..మారుతి ఈకోలో డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, జుదీణ తో కూడిన యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, చైల్డ్ లాక్, స్లైడింగ్ డోర్లు, డ్రైవర్, ప్యాసింజర్ సైడ్ ఎయిర్‌బ్యాగ్‌లు, రివర్స్ పార్కింగ్ సెన్సార్ వంటి ప్రత్యేక లక్షణాలు ఇందులో ఉన్నాయి. కాగా, ఈకో ధర రూ. 5.44 లక్షల నుండి ప్రారంభమవుతుంది.


## 4జి టవర్లను 5జిగా మారుస్తాం




ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ దేశ వ్యాప్తంగా ఒక్క లక్ష 4జి మొబైల్ టవర్లను స్వదేశీ పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిందని కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. వీటిని వచ్చే జూన్ నుంచి 5జిగా మార్చే ప్రక్రియను చేపట్టనున్నా మని చెప్పారు. సెప్టెంబర్ 2023 నుంచి 2025 మార్చి 5 మధ్య 83,629 బిఎస్ఎన్ఎల్ టవర్లను 4జిగా ఆధునీకరించామని ఇటీవలే పార్లమెంట్‌కు మంత్రి తెలిపారు. మరో 74,123 సైట్లను 4జిగా మార్చనున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద వీటిని అప్‌గ్రేడ్ చేస్తోన్నామని చెప్పారు. ప్రభుత్వం డైరెక్ట్ టు డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా తాజాగా వెల్లడించారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు. అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు. భారత్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీని కోసం ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపిస్తున్నాయ న్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్‌కు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో నాలుగు టెలికం కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 120 కోట్లకు పైగా పెరిగిందన్నారు. 97 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ప్రయివేటు టెల్కోలకు స్పెక్ట్రం ఫీజులు, వేలం లేకుండానే ఈ సేవలకు అనుమతులు ఇవ్వడంపై ఆందోళనలు వ్యక్తమవుతోన్న విషయం తెలిసిందే.

# భారీగా తగ్గిన టోల్ ట్యాక్స్

కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్‌ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చవుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్‌లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారు జాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్




ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్‌పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్‌హెచ్‌ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది. ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్‌ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్‌లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్‌హెచ్‌ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

# చట్ట ప్రకారం ఎంత బంగారం ఉండొచ్చు

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. లిమిట్‌కు మించి బంగారం ఉంటే మాత్రం.. దానికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని 132 సెక్షన్ ఈ విషయాన్ని సూచిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు.. మీ వద్ద పరిమితికి మించి గోల్డ్ లభిస్తే.. అవి ఎలా వచ్చాయో లెక్కలు చూపించాలి. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలి. వారసత్వంగా సంక్రమించిన నగలైతే.. గిఫ్ట్ రూపంలో వచ్చిన డాక్యుమెంట్స్ కూడా ఇవ్వాలి. లేదంటే జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. మన దేశం ప్రజలు బంగారు ప్రియులు. బంగారు ఆభరణాలను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఆర్థిక స్థోమతకు తగ్గట్టుగా నగదును పొదుపు చేసుకుని మరీ పసిడిని కొనుగోలు చేస్తుంటారు. పండగలు, పెళ్లిళ్లు ఇలా శుభకార్యం



ఏదైనా బంగారం కొంటూనే ఉంటారు. బంగారాన్ని ఓ హోదాగా భావించి ఒంటి నిండా బంగారు ఆభరణాలతో ముస్తాబు అవుతారు. ఎక్కడికెళ్లినా సరే బంగారం ఉండాల్సిందే. అయితే బంగారం గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం? అసలు మీరు ఒంటినిండా బంగారం వేసుకుంటున్నారు కదా అది ఎంత వరకు మీ దగ్గర ఉండాలో అన్న విషయం ఎవరికైనా తెలుసా? మోతాదుకి మించి బంగారం మీ వద్ద ఉంటే ఏం జరుగుతుందో తెలుసా? ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, వ్యక్తుల దగ్గర ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ లిమిట్ మించితే, దాని గురించి లెక్కలు చూపించాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని సెక్షన్ 132 ఈ నియమాన్ని సూచిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు చేసినప్పుడు, పరిమితి కంటే ఎక్కువ బంగారం దొరికితే, దాని మూలం గురించి వివరణ ఇవ్వాలి. సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించాలి. వారసత్వంగా వచ్చిన నగలైతే, గిఫ్ట్‌గా వచ్చినట్లు ఆధారాలు చూపాలి. లేకపోతే, ప్రభుత్వం దానిని జప్తు చేయవచ్చు.

# స్పోర్ట్స్

# ఆస్ట్రేలియాకు గుడ్ న్యూస్.. డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడనున్న ఆ ఇద్దరు!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు మరో రెండు నెలల సమయమే ఉంది. రెండేళ్ల క్రితం విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా మరోమారు టెస్టు గద ను ఒడిసిపట్టాలనే కసితో ఉంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీ సన్నద్ధతలో ఉన్న మాజీ ఛాంపియన్‌కు గుడ్ న్యూస్. లార్డ్స్‌లో జరిగే ఫైనల్ పోరుకు ఇద్దరు కీలక ఆటగాళ్లు అందుబాటులో ఉండే అవకాశముంది. పేస్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్ లు త్వరలోనే జట్టుతో కలుస్తారని సమాచారం. వెన్నుపాముకు సర్జరీ చేయించుకున్న గ్రీన్ తాను వేగంగా కోలుకుంటున్నాడు. ఈమధ్యే అతడు ఆస్పత్రి బెడ్ మీద నవ్వుతూ దిగిన ఫొటోను, ఆ తర్వాత ఫిట్‌గా మారిన ఫొటోను అభిమానులతో పంచుకున్నాడు. 'నేను ఫిట్‌గానే ఉన్నా. త్వరలోనే ఇంగ్లండ్ కౌంటీ క్లబ్.. గ్లాకోసెస్టర్‌షైర్ తరఫున మైదానంలో అడుగు పెట్టనున్నాను. ఒకవేళ వెస్టర్న్ ఆస్ట్రేలియా జట్టు షెఫీల్డ్ షీల్డ్ ఫైనల్ చేరితే.. ఆ మ్యాచ్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని వెల్లడించాడు గ్రీన్. తొడకండరాల గాయం నుంచి కోలుకుంటున్న నాథన్ లియన్ సైతం త్వరలోనే ఫామ్ చాటుకోనున్నాడు. అతడు కూడా స్వదేశంలో జరుగుతున్న షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో ఆడే అవకాశం ఉందని టాక్. అదే జరిగితే.. వీళ్లిద్దరూ డబ్ల్యూటీసీ ఫైనల్ కల్లా జట్టుతో కలిసే అవకాశముంది. ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానంలో డబ్ల్యూటీసీ మూడో సీజన్ ఫైనల్




నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 11వ తేదీ నుంచి 15 వరకు జరిగే టైటిల్ పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. రెండేళ్ల క్రితం టీమిండియాకు షాకిచ్చి టెస్టు గదను సొంతం చేసుకున్న కంగారు జట్టు.. రెండోసారి కూడా విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా గెలవని సఫారీలు.. ఈ అవకాశాన్ని జారవిడవకూడదని భావిస్తున్నారు.

## ముంబై ఇండియన్స్‌కు గుడ్ న్యూస్.. ప్రాక్టీస్ మొదలు పెట్టిన బుమ్రా




ఐపీఎల్-2025లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్‌కు ఓ గుడ్ న్యూస్ అందింది. ఆ జట్టు స్టార్ పేసర్, టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా తిరిగి మైదానంలో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న బుమ్రా ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావసం పొందుతున్నాడు. ఈ క్రమంలో జస్ప్రీత్ నెట్స్‌లో బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. తాజాగా బుమ్రా ప్రాక్టీస్‌కు సంబంధించిన ఓ వీడియో బయటకు వచ్చింది. దీంతో ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆఖరి టెస్టులో గాయపడిన బుమ్రా.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు బుమ్రా దూరమయ్యాడు. అయితే బుమ్రా రీ ఎంట్రీపై ఇంకా క్లారిటీ లేదు. బుమ్రా ఫిట్‌నెస్‌పై తాజాగా ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ జయవర్ధనే కూడా స్పందించాడు. "బుమ్రా తన రోజూ ప్రాక్టీస్ చేస్తున్నాడు. త్వరలోనే ఆ స్పీడ్ స్టార్ కోలుకుంటాడని ఆశిస్తున్నాము. ఎప్పుడొస్తాడు అనేది మాత్రం చెప్పలేము" అని జయవర్ధనే పేర్కొన్నాడు. కాగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోని వైద్యబృందం బుమ్రాకు ఈ వారంలో ఫిట్‌నెస్ టెస్టు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆ టెస్టును బుమ్రా క్లియర్ చేసినట్లైతే త్వరలోనే ముంబై జట్టులో బుమ్రా చేరే అవకాశముంది. బుమ్రా గతేడాది అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. టీమిండియా టీ20 వరల్డ్‌కప్ గెలవడంలో బుమ్రాదే కీలక పాత్ర. ఆ తర్వాత బీజీటీని భారత్ కోల్పోయినప్పటికి బుమ్రా మాత్రం 32 వికెట్లతో లీడిగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. దీంతో అతడికి 2024 ఏడాదికి గాను ఐసీసీ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు వరించాయి. ఇక ముంబై ఇండియన్స్ విషయానికి వస్తే.. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలైంది.

## రాయల్స్ చేతిలో పరాజయం.. సెంచరీ కొట్టిన సీఎస్‌కే




ఐపీఎల్‌లో ఫైవ్ టైమ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల సెంచరీని పూర్తి చేసుకుంది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమితో సీఎస్‌కే ఈ ల్యాండ్ మార్కును తాకింది. తద్వారా ఐపీఎల్‌లో 100 పరాజయాలు పూర్తి చేసుకున్న ఏడో జట్టుగా నిలిచింది. సీఎస్‌కేకు ముందు ఢిల్లీ (134), పంజాబ్ (133), ఆర్సీబీ (128), కేకేఆర్ (118), ముంబై ఇండియన్స్ (117), రాజస్థాన్ రాయల్స్ (108) 100 పరాజయాల మార్కును తాకాయి. మధ్యలో రెండు సీజన్లు మినహా ఐపీఎల్ మొత్తంలో పాల్గొన్న సీఎస్‌కే ఇప్పటివరకు 242 మ్యాచ్‌లు ఆడి 139 విజయాలు, 100 పరాజయాలను ఎదుర్కొంది. ఐపీఎల్‌లో అత్యధిక విజయాలు సాధించిన జట్ల జాబితాలో సీఎస్‌కే రెండో స్థానంలో ఉంది. ముంబై (142) టాప్‌లో ఉండగా.. సీఎస్‌కే (139), కేకేఆర్ (131), ఆర్సీబీ (123), ఢిల్లీ (114), రాజస్థాన్ (111), పంజాబ్ (110) వరుస స్థానాల్లో ఉన్నాయి. కాగా, ఐపీఎల్-2025లో భాగంగా నిన్న (మార్చి 30) రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 6 పరుగుల స్వల్ప తేడాతో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ గెలిచిన ఆ జట్టుకు ఇది వరుసగా రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్స్.. నితీశ్ రాణా (36 బంతుల్లో 81బీ 10 ఫోర్లు, 5 సిక్సర్లు) విజృంభించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. రాయల్స్ ఇన్నింగ్స్‌లో నితీశ్‌తో పాటు శాంసన్ (16 బంతుల్లో 20బీ ఫోర్, సిక్స్), రియాన్ పరాగ్ (28 బంతుల్లో 37బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు), హెట్‌మైర్ (16 బంతుల్లో 19బీ ఫోర్, సిక్స్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. సీఎస్‌కే బౌలర్లలో నూర్ అహ్మద్ (4-0-28-2), పతిరణ (4-0-28-2), ఖలీల్ అహ్మద్ (4-0-38-2) అద్భుతంగా బౌలింగ్ చేశారు. జడ్డూ, అశ్విన్ తలో వికెట్ తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్య ఛేదనకు దిగిన సీఎస్‌కే.. రుతురాజ్ (44 బంతుల్లో 63బీ 7 ఫోర్లు, సిక్స్), జడేజా (22 బంతుల్లో 32 నాటౌట్‌బీ 2 ఫోర్లు, సిక్స్), ధోని (11 బంతుల్లో 16బీ ఫోర్, సిక్స్) పోరాడినా లక్ష్యానికి 7 పరుగుల దూరంలో నిలిచిపోయింది. రాయల్స్ బౌలర్లలో హసరంగ (4-0-35-4), ఆర్చర్ (3-1-13-1) అద్భుతంగా బౌలింగ్ చేశారు. చివరి ఓవర్‌లో సీఎస్‌కే గెలుపుకు అవసరం కాగా.. సందీప్ శర్మ 13 పరుగులకే ఇచ్చి రాయల్స్‌కు ఈ సీజన్‌లో తొలి గెలుపును అందించాడు.



## వేసవిలో ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమైన హెూల్‌సమ్ ఎంటర్‌టైనర్ "ఒక బృందావనం"

కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే "ఒక బృందావనం". నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శు ధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ప్రమోషన్స్‌ను కూడా మొదలుపెట్టి మీ ముందుకు ట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు మరియు సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు మరియు సంగీత దర్శకులు సన్నీ మరియు సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు. చంద్రబోస్, రామజోగై శాస్త్రి, శ్యామ్ కాసర్ల, శ్రీనివాస మౌళి మరియు కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యంతో, ఈ పాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.

## వెంకటేశ్ సరసన ఐశ్వర్య రాయ్?

తెలుగు చిత్రపరిశ్రమలో విక్టరీ వెంకటేశ్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. మాస్ యాక్షన్ అయినా.. అందమైన ప్రేమకథ అయిన అద్భుతమైన నటనతో అడియన్స్ హృదయాలు దోచేస్తుంటాడు వెంకీ. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకు వెంకటేశ్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో ప్రేమించుకుందాం రా ఒకటి. డైరెక్టర్ జయంత్ సి.పరాన్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఇందులో వెంకీ జోడిగా అంజలా ఝవేరి నటించిన సంగతి తెలిసిందే. వీరిద్దరి మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు, ప్రతినాయకుడిగా జయప్రకాష్ రెడ్డి నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాలో అంజలా ఝవేరి కంటే ముందు మరో హీరోయిన్ ను అనుకున్నారట. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్య రాయ్. అంతకుముందే ఫ్యామిలీ ఫ్రెండ్స్ ద్వారా ఐశ్వర్యతో జయంత్ కు పరిచయం ఉంది. దీంతో ఆమెను ఈ సినిమాలోకి తీసుకోవాలని అనుకున్నారట. ఇక ఇదే విషయాన్ని మూవీ టీంకు చెబితే వాళ్లు నో చెప్పారట. ఎందుకంటే అప్పటికే ఆమె నటించిన రెండు మూడు సినిమాలు ఫ్లాప్ కావడంతో ఆమెకు ఐరెన్ లెగ్ అన్న ట్యాగ్ వచ్చింది. అందుకే ఆమెను కథానాయికగా తీసుకోలేదని సమాచారం. దీంతో ప్రేమించుకుందాం రా సినిమాలో ఐశ్వర్య రాయ్ స్థానంలోకి అంజలా ఝవేరిని తీసుకుంది చిత్రయూనిట్. ఇదిలా ఉంటే..హిందీలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది ఐశ్వర్య రాయ్. ఆమె నటించిన చిత్రాన్ని సూపర్ హిట్ కావడంతో టాప్ హీరోయిన్ అయిపోయారు. ఆ తర్వాత నాగార్జున, జయంత్ కాంబోలో వచ్చిన రావోయి చందమామ సినిమాలో మాత్రం ఐశ్వర్య రాయ్ స్పెషల్ సాంగ్ చేశారు. ఐశ్వర్య తెలుగులో నటించిన ఏకైక సినిమా రావోయి చందమామ.








## ప్రదీప్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్ చూశారా?

తెలుగులో కొన్నేళ్ల పాటు పాపులర్ యాంకర్ గా కొనసాగిన ప్రదీప్ మాచిరాజు.. 30 రోజుల్లో ప్రేమించడం ఎలా? అనే సినిమాలో గతంలో హీరోగానూ నటించాడు. కానీ హిట్ కొట్టలేకపోయాడు. ఇప్పుడు యాంకరింగ్ ని పక్కనబెట్టి మరో మూవీలో హీరోగా నటించాడు. అదే 'అక్కడ అమ్మాయి ఇక్కడ అ?బ్బాయి'. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఓ కుర్రాడు.. ఊహించని విధంగ ఓ పల్లెటూరికి వెళ్తాడు. ఆ ఊరిలో ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నాడు? ఇందులో హీరోయిన్ పాత్రేంటి? అనేది మిగతా స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ లో కామెడీ పర్లేదనేలానే ఉంది. ఏ?ప్రిల్ 11న సినిమాను థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రదీప్ సరసన దీపిక పిల్లి హీరోయిన్ కాగా.. నితిన్-భరత్ దర్శకులుగా పరిచయమవుతున్నారు. మరి ఈ సారైనా ప్రదీప్ హిట్ కొడతాడేమో చూడాలి?




## ఆ స్టార్ హీరోయిన్‌తో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్‌లో రెబల్ స్టార్ పెళ్లి గురించి చర్చ ఇప్పటి నుంచి మొదలైంది కాదు. గత పదేళ్లుగా ఏదో ఒక సందర్భంలో ప్రభాస్ పెళ్లి ముచ్చట వినిపిస్తూనే ఉంటుంది. అలా మరోసారి ఇటీవలే ప్రభాస్ పెళ్లి లొల్లి మొదలైంది. ఓ ప్రముఖ వ్యాపారవేత్త కూతురిని ఆయన పెళ్లాడబోతున్నారని టాక్ వచ్చింది. కానీ ఈ విషయంపై ఆరా తీస్కే అదంతా ఒట్టి పుకారే తేలిపోయింది. ఈ విషయంపై ఆయన టీమ్ సైతం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలేనని కొట్టిపారేసింది. ఇక ప్రభాస్ అన్న పెళ్లి ముచ్చట వచ్చినప్పుడల్లా ఆ స్టార్ హీరోయిన్ పేరు కూడా వినిపిస్తుంది. ఎందుకంటే వీరిద్దరు జంటగా పలు సూపర్ హిట్ మూవీల్లో నటించారు. ఆమె మరెవరో కాదు.. టాలీవుడ్ అభిమానులు స్వీటీ అని పిలుచుకునే అనుష్క శెట్టి. వీరిద్దరూ పెళ్లి చేసుకుంటే చూడాలని ఎంతోమంది సినీ ప్రియులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఇదేది అంత ఈజీగా అయ్యే పనిలా మాత్రం కనిపించడం లేదు. అందుకే ఓ నెటిజన్ వినూత్న ఆలోచనతో ఓ వీడియోను రూపొందించాడు. అది చూస్తే ఈ జంట ఇంత చూడముచ్చటగా ఉన్నారా? అంటూ కామెంట్స్ చేయకుండా ఉండలేరు. అంతలా ఎడిట్ చేసిన ఓ నెటిజన్ ఆ వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. ఇంతకీ ఆ వీడియో ఏంటో చూసేద్దాం పదండి. నెటిజన్ ఎడిట్ చేసిన ఫోటోలతో ప్రభాస్- అనుష్క శెట్టికి పెళ్లైనట్లు ఊహించుకుని ఓ వీడియోను రూపొందించాడు. పెళ్లి మాత్రమే కాదు.. ఈ జంటకు పిల్లలు పుడితే ఎలా ఉంటారో కూడా ఊహించి మరీ ఫోటోలు ఎడిట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. అలా ఎడిట్ చేసిన ఫోటోలు చూస్తే ప్రభాస్- అనుష్క జోడీ టాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఆ ఫోటోలు మీరు కూడా చూసి ఊహల్లో విహరించండి.



## ఫకీర్ బాబాగా మారిన సిద్ధు జొన్నలగొడ్డ..

### హైప్ పెంచేస్తున్న జాక్ రంజాన్ స్పెషల్ లుక్

డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ . ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్ SVCC 37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధు జొన్నల గడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,